నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
ఆదివారం
13 జూలై 2025


# పునరావాస కేంద్రం ను అడ్డుకున్నది కాంగ్రెస్ నాయకులే

- పూటకు పార్టీ మారే నాయకులు బిఆర్ఎస్ ను విమర్శించే నైతిక హక్కు లేదు
- భూత్పూర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు స్పష్టం



**నేటి సాక్షి, నారాయణపేట, జులై 12 :** భూత్పూర్ పునరావస గ్రామం గా నోచుకోకుండా అడ్డుకున్నది భూత్పూర్ గ్రామకాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపిటిసి కురుమయ్య గౌడ్ వారి అనుచరులేనని గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కురువ చిన్న నరసింహులు బీరప్ప బుడ్డ బీరప్ప లక్ష్మయ్య బోయ అన్నయ్య కోరి అంజప్ప హనుమంతు లు స్పష్టం చేశారు శనివారము వారు ఏర్పాటు చేసిన విలేకరు సమావేశంలో మాట్లాడుతూ కురుమయ్య గౌడ్ తన అనుచరుల తమ ప్రయోజనం కోసం అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీలో పూటకు పార్టీ మార్చేవారు బిఆర్ఎస్ ను విమర్శించే నైతిక హక్కు లేదన్నారు 2010లో గ్రామానికి పునారావసం గ్రామంగా గుర్తించి జీవో తీసుకొచ్చింది మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు 2009 నుంచి 2014 వరకు ఎమ్మెల్యేగా ఉన్న దయాకర్ రెడ్డితో మీరు ఎందుకు పునాస గ్రామంగా జీవోను అమలు చేయలేకపోయారు అని ప్రశ్నించారు కేంద్రం పేరు చెప్పి ప్రతి షెడ్ కు పదివేల చొప్పున దాదాపు 40 లక్షలు వసూలు చేసిన కురుమయ్య గౌడ్ ది కాదా అని వారు ప్రశ్నించారు నేటి వరకు గ్రామ ప్రజలకు ఆ లెక్కలను చూపించలేక ముఖాన్ని చాటేసుకునేది వాస్తవం కాదని మరో మారువారు. ప్రశ్నించారు త్రీసభ్యకమిటీ సభ్యులు గ్రామానికి వచ్చి బీబీఆర్ ఎస్ బి బి ఆర్ నెంబర్ అని వేస్తుంటే ఏఈ పై దాడి కి ప్రయత్నించినా నేటి కాంగ్రెస్ నాయకుల అనే విషయాన్ని మర్చిపోవద్దని వారు సూచించారు 2018లో మరోసారి ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత చిట్టెం రామ్మోహన్ రెడ్డి గ్రామాలకు పునర్స పునర్వాస గ్రామాల్లో గుర్తించి నిర్వాసితులకు అన్ని రకాలుగా సాయం చేయాలని కోర్టులో కేసు వేయించిన మాట వాస్తవం కాదని వారు ప్రశ్నించారు 2021లో కోర్టులో గెలిచిన తర్వాత అడ్వకేట్ ద్వారా నోటిఫికేషన్ వేయించుకోవాలని గ్రామ సర్పంచ్ తో పాటు తనను పిలిచిన చెప్పిన విషయము మర్చిపోవడం ఎంతవరకు సమంజసం అని వారు అన్నారు చెప్పిన పట్టించుకోకుండా కాలయాపన చేసింది భూత్పూర్ కాంగ్రెస్ నాయకులేనని వారు అన్నారు 2025లో జనవరిలో సర్పంచి ఎన్నికలు జరుగుతాయని ఉద్దేశంతోటి మంత్రి జూపల్లిని పిలిపించి వారంలోగా నోటిఫికేషన్ వేస్తామని ప్రకటించిన విషయం ఏమైందని వారు అడిగారు మళ్లీ సెప్టెంబర్ నెలలో స్థానిక సంస్థ ఎన్నికలు జరుగుతాయని ఉద్దేశంతోనే కొత్త డ్రామాకు దింగరని అన్నారు ఇందులో భాగంగానే శుక్రవారం నాడు గ్రామ పంచాయతీ దగ్గర సమావేశం ఏర్పాటు చేసి ప్రజల ఓట్లను ఎలా దండుకోవాలని వారిని ఎలా మోసం చేయాలని దురుబుద్ధి దురుద్దేశంతోటే ఈ యొక్క సమావేశం నిర్వహించి బిఆర్ఎస్ పార్టీని విమర్శించడం జరిగిందని వారు స్పష్టం చేశారు.

# మక్తల్ లో క్రీడల మైదానాన్ని సందర్శించిన మంత్రి

## మక్తల్ లో క్రీడల మైదానాన్ని సందర్శించిన మంత్రి వాకిటి శ్రీహరి



**నేటి సాక్షి,నారాయణపేట, జూలై 12 :** నారాయణపేట జిల్లాలోని మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో క్రీడా మైదానాన్ని సందర్శించిన తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ డెవలప్మెంట్, క్రీడలు, యువజన సర్వీసులు మరియు మత్స్యశాఖ మంత్రివర్యులు డా. వాకిటి శ్రీహరి గారు. ఈ సందర్భంగా వారు క్రీడా మైదానాన్ని మొత్తం తిరిగి పరిశీలించారు. మైదానంలో ఆడుతున్న క్రీడాకారులతో మాట్లాడుతూ, మీలాంటి ఎందరో క్రీడాకారుల్ని తయారు చెయ్యడం కొరకు రాష్ట్రంలో గల దాదాపు అన్ని మైదానాల్ని పునరుద్ధరించే దిశగా అడుగులు వేస్తున్నామని అన్నారు. అందులో భాగంగా మక్తల్ క్రీడా మైదానానికి కావాల్సిన వసతులను త్వరలోనే కల్పించబోతున్నాం అని అన్నారు. అదే విధంగా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మక్తల్ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను తీసుకువచ్చాం. దానికి కావాల్సిన భవన నిర్మాణం కోసం స్థలాలను పరిశీలించగా, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవనాన్ని డిగ్రీ కళాశాలకు కేటాయించడం కోసం సంబంధిత అధికారులతో మాట్లాడాం అని తెలియజేశారు. త్వరలోనే ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సొంత భవనం ఏర్పాటు చేస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి బీటీ రోడ్డుకు శంకుస్థాపన



## కొత్తపల్లి బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన మంత్రి డా. వాకిటి శ్రీహరి



**నేటి సాక్షి, నారాయణపేట, జూలై 12 :** నారాయణపేట జిల్లాలోని ఉట్కూర్ మండలంలోని కొత్తపల్లి గ్రామానికి ఒక కోటి తొంబై లక్షల రూపాయలతో నూతనంగా బీటీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ డెవలప్మెంట్, క్రీడలు యువజన సర్వీసులు మరియు మత్స్యశాఖ మంత్రివర్యులు డా. వాకిటి శ్రీహరి గారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత ప్రభుత్వం రెండు సార్లు ఈ రోడ్డు పేరు చెప్పి ఓట్లు వేయించుకుని, రోడ్డు వెయ్యకుండా మోసం చేశారని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు కొత్తపల్లి గ్రామానికి 1కోటి 90లక్షల రూపాయలతో రోడ్డు వేయిస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ మంజూరు పత్రాలను అందజేస్తూ, గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నామని అన్నారు. దానికి గ్రామ ప్రజలు కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి సాక్షి వార్తకు స్పందించిన అధికారులు

చురుకుగా కొనసాగుతున్న కల్వర్టు పనులు..



**నేటి సాక్షి నారాయణపేట, జులై 12:** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలో గత రెండు రోజుల కిందట సిపిఐ ఆధ్వర్యంలో కల్వ ర్టు పనులు చేపట్టకపోతే నిరాహార దీక్ష చేపడతామంటూ వచ్చిన నేటి సాక్షి వార్తకు అధికారులు శనివారం స్పందించి ధన్వాడ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో పనులను చురుగ్గా చేపట్టారు. ధన్వాడ గ్రామపంచాయతీ అధికారులకు సిపిఐ ఆధ్వర్యంలో ప్రత్యేక కృతజ్ఞతలను జిల్లా నాయకులు వెంకటేష్ తెలిపారు.

# 1541 రోజులుగా పేదలకు అన్నదానం

మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్




**నేటి సాక్షి ప్రతినిధి, వేములవాడ: ( కోక్కుల వంశీ ) :** మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1541 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున లక్ష్మీగణపతి కాంప్లెక్స్, రాజన్న భీమేశ్వర ఆలయాల వద్ద పేదలకు, అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా గుమ్మడి శంకర్, గుమ్మడి రాజు గార్ల జ్ఞాపకార్థం గుమ్మడి భరత్ మరియు కుటుంబ సభ్యులు శాశ్వత దాతలుగా జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహలత దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, శిరీష సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణ ఉన్నారని, ఒక్క పూటైనా పేదల అన్నదానానికి సహకారం అందించాలను కునే దాతలు ట్రస్టు సభ్యులను గాని 92469 39388 నంబరుకు గాని సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు. ఈ అన్నదాత కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు నాగుల చంద్రశేఖర్, పొలాస రాజేందర్, పసుల శ్రీనివాస్, సగ్గు రాహుల్, పుల్లూరి కృష్ణ మరియు గుమ్మడి వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల కోసం ఘనంగా పూజలు



**నేటి సాక్షి, నారాయణపేట, జూలై 12:** వర్షాలు సమృద్ధిగా కురవాలని. .... పాడిపంటలు బాగా పండాలని.... నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని చిత్త నూరు గ్రామం లో శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం లో శివలింగం ను జలదిగ్బంధనం చేయడం జరిగింది.

# అక్రమ నిర్మాణాలకు అడ్డాగా మేకన్ గడ్డ







- 111 జీవో కు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు
- వెంటనే మేకన్ గడ్డ పై జరుగుతున్న అక్రమ నిర్మాణపై చర్యలు చేపట్టాలి

**నేటి సాక్షి రాజేంద్రనగర్, (ఎడ్ల శివ కుమార్) :** మేకన్ గడ్డ అక్రమ నిర్మాణాలకు అడ్డగా అయిందని 111 జీవో కు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్న మున్సిపల్ అధికారుల సిబ్బంది పట్టించుకోవడం స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం నార్సింగ్ మున్సిపాలిటీ మేకన్ గడ్డ 111 జీవో లోని భారీ ఫామ్ హౌస్ రిసార్ట్ హెూటల్స్ ఎలాంటి పర్మిషన్ లేకుండా జోరుగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్న మున్సిపల్ కమిషనర్ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎకరాల కొద్దిగా ఫామ్ హౌస్ అక్రమంగా నిర్మిస్తున్న అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. తక్షణమే అక్రమ నిర్మాణాలపై చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## శివాలయానికి విరాళం



**నేటి సాక్షి, నారాయణపేట, జూలై 12 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ శివాలయంలో అమ్మవారి ఉత్సవాల (దసరా) కోసం అడ్వకేట్ అయ్యప్ప గారు రూ, 50001 అక్షరాల 50 వేల ఒక్క రూపాయి వీరశైవ సమాజం పట్టణ అధ్యక్షుడు శ్రీ జగదీశ్వర్ గారికి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దలు శ్రీ బసవరాజు, శ్రీ తిప్పయ్య, శ్రీ ప్రసాద్ యువజన అధ్యక్షులు శ్రీ విశ్వేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమీషనర్ రాజేందర్ నీ ఘనంగా సన్మానం



**నేటి సాక్షి కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి జూలై 12 :** కాఘజ్ నగర్ పట్టణంలో శనివారం రోజు చైతన్య వికలాంగుల సంగం ప్రెసిడెంట్ ఎండీ కాయ్యుమ్, జనరల్ సెక్రటరీ పి రమాకాంత్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమీషనర్ రాజేందర్ నీ ఘనంగా సన్మానం చేసారు. ఈ సందర్బంగా కాయ్యుమ్ మాట్లాడుతూ మా తోటి మిత్రుడు మున్సిపల్ కమీషనర్ గా బాధ్యతలు చేపట్టడం చాలా సంతోషం ముగా ఉంది అన్నారు. శాలువా కప్పి స్వీట్ పంపిణి చేసి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో ఎం ఆర్ పి ఎస్ మరియు వి హెచ్ పి ఎస్. రాష్ట్ర నాయకులు జల్లంపల్లి శ్రీనివాస్ మాదిగ, ఆర్ సప్తగిరి, గుల్జర్ భాయ్, ఎన్నం రవీందర్, నాజిరాబాను, తిరుపతమ్మ, పి సత్తయ్య, కే సతీష బి బాపు తదితరులు పాల్గొన్నరు.

## ఎంపీడీవో కార్యాలయం వద్ద తాగునీటి వసతి కల్పించాలి



**నేటి సాక్షి,నారాయణపేట, జూలై 12 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద తాగునీటి వసతి కల్పించాలని లోని వివిధ గ్రామాల చెందిన ప్రజలు కోరుతున్నారు. కార్యాలయం వద్ద వేసిన బోరు అరగంటకోసారి బోరు పనిచేస్తుందని ప్రజలు తెలిపారు. త్రాగడానికి ఇబ్బందులకు గురవుతున్నారు. కార్యాలయం వద్ద మండల తాసిల్దార్ కార్యాలయం, మహిళా సమాఖ్య, ఎంఈఓ కార్యాలయాలు ఉన్నాయి. ఇక్కడ సెల్ఫోన్ టవర్ కూడా సక్రమంగా రావడం లేదని వివిధ గ్రామాల ప్రజలు వాపోతున్నారు. కారులు స్పందించి ఎంపీడీవో కార్యాలయం వద్ద తాగునీటి వసతి, సెల్ఫోన్ టవర్ సౌకర్యం కల్పించాలని మరికల్ మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.


## మృతుల కుటుంబాలకు బియ్యం అందజేత



**నేటి సాక్షి,గన్నేరువరం,(బుర్ర అంజయ్య గౌడ్) :** గన్నేరువరం మండల పరిధిలోని చీమలకుంటపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన బామండ్ల రమేష్, బామండ్ల నరేష్ మరణించగా శనివారం కాంగ్రెస్ నాయకులు వారి కుటుంబాలను పరమర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. 25 కిలోలు బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమములో జంగటీ ప్రకాష్ , బామండ్ల ఆంజనేయులు, కుసుంబ తిరుపతి, తుమ్మ చందు, ,తధితరులు పాల్గొన్నారు.

# కాజూరులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

**చిత్తూరు నియోజకవర్గం, చిత్తూరులోని కాజూరులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం**



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** చిత్తూరు కార్పొరేషన్ పరిధిలోని కాజూరులో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు.., ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారితో కలిసి చిత్తూరు పార్లమెంటు సభ్యులు శ్రీ దగ్గుమళ్ళ ప్రసాదరావు గారు, చిత్తూరు ఎమ్మెల్యే శ్రీ గురజాల జగన్ మోహన్ గారు, మాజీ ఎమ్మెల్సీ శ్రీ దొరబాబు గారు, నగర మేయర్ కుమారి ఆముద గారు, పుంగనూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ చల్లా బాబు గారు, చూడా చైర్ పర్సన్ శ్రీమతి కటారి హేమలత గారు, డిప్యూటీ మేయర్ రాజేష్ రెడ్డి గారు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కాజూరు బాలాజీ, కాజూరు రాజేష్ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. కాజూరుకి విచ్చేసిన రాష్ట్ర మంత్రి శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు, చిత్తూరు పార్లమెంటు సభ్యులు శ్రీ దగ్గుమళ్ళ ప్రసాదరావు గారు, చిత్తూరు ఎమ్మెల్యే శ్రీ గురజాల జగన్ మోహన్ గారికి పుష్పాలు, గజమాలతో కాజూరు ప్రాంత కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు...ఘన స్వాగతం పలికారు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను పంచుతూ.. ప్రజా సంక్షేమం కోరి కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను కాజూరు ప్రజలకు వివరించారు ప్రజా ప్రతినిధులు ఇది మంచి ప్రభుత్వం అంటూ.., రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వాన్ని ప్రశంసించి.., మళ్ళీ మాకు కూటమి ప్రభుత్వమే కావాలంటూ తమ ఆకాంక్షను కాజూరు ప్రాంత ప్రజలు మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలకు తెలియజేసారు.

# చట్ట బద్దత రిజర్వేషన్ లు అమలుచేశాకే ఎన్నికలు నిర్వహించాలి



**బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లికృష్ణ**

**నేటి సాక్షి,నారాయణపేట, జూలై 12 :** నారాయణ పేట్ జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ భవన్ లో నియోజకవర్గం ముఖ్యనాయకుల సమావేశం లో బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లికృష్ణ యాదవ్ మాట్లాడుతూ బీసీ దళపతి రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణ య్య గారి పోరాట ఫలితంగానే కాంగ్రెస్ పార్టీ ఎన్ని కలలో బీసీ డిక్లరేషన్ లో బీసీ రిజర్వేషన్ లు పెంచుతామని ప్ర కటించింది తప్పా బీసీల పై ప్రేమ తో కాదని, స్థానిక సంస్థల ఎన్నికలలో కంటి తుడుపు చర్య లా కాకుండా చట్ట బద్ధతతో కూడిన 42శాతం రిజర్వేషన్ లు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చట్టబద్ధతలేని ఆర్డినెన్స్ ల ద్వారా బీసీలకు ఒరిగేదేమీ లేదని , గతంలో కేరళ, బీహార్ రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా స్థానిక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్లను పెంచాలని చేసిన ప్రయత్నాన్ని 50% రిజర్వేషన్ల సీలింగ్ విధానానికి వ్యతిరేకమవుతుందని కోర్టులు అడ్డుకున్న సంగతి తెలిసిందే, రిజర్వేషన్ల పెంపును వ్యతిరేకంగా ఎవరైనా కోర్టుకు వెళితే ఎన్నికలు ఆగిపోతాయన్న విషయం రాష్ట్ర ప్రభుత్వానికి తెలియనిది కాదని అన్నారు. రిజర్వేషన్లు అమలు కాకముందే బీసీ సంక్షేమ శాఖ మంత్రి స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకోవడం వెనుక మతలబ్ ఏమిటని ప్రశ్నించారు. అసెంబ్లీలో బిల్లు ఆమోదం పొందిన తర్వాతే పాఠశాలలు ప్రారంభమయ్యాయని విద్యాసంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఎందుకు అమలు చేయలేదని, ప్రభుత్వ అనుసంధానమైన నామినేటెడ్ పోస్టులలో బీసీలకు అవకాశం కల్పించకుండా ఎందుకు అణచివేస్తున్నారని మండిపడ్డారు. మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నంత మాత్రాన రిజర్వేషన్లు అమలు అయినట్లు కాదని, దానికి చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంటుందని, సంబరాలు మానుకొని చట్టబద్ధతో కూడిన రిజర్వేషన్ల అమలు కోసం ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని అధికార పార్టీలో పని చేస్తున్న ప్రజా ప్రతినిధులను మాజీ ప్రజా ప్రతినిధులను, కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమం లో బీసీ జాగృతి సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేష్ యాదవ్,జిల్లా అధ్యక్షులు ఎడ్ల కుర్మయ్య నారాయణ పేట్ నియోజకవర్గం అధ్యక్షులు గణేష్ ముదిరాజ్,మద్దూర్ మండలఅధ్యక్షులు వెంకటప్ప, దామరగిద్ద మండలఅధ్యక్షులు గజలప్ప, రమేష్,గొడుగు నర్సిములు, వెంకటయ్య, లక్ష్మప్ప, శ్రీనివాస్, రాం తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
ఆదివారం
13 జూలై 2025


# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చారిత్రాత్మక నిర్ణయం

- బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చారిత్రాత్మక నిర్ణయం
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి




**నేటి సాక్షి, గన్నేరువరం, ( బుర్ర అంజయ్య గౌడ్):** గన్నేరువరం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించడం పట్ల కాంగ్రెస్ నాయకులు పటాసులు పిలిచి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీ ఇచ్చిన మాటకు కట్టుబడి తెలంగాణ ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లను ప్రకటించడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాహసోపేతమైన చారిత్రాత్మక నిర్ణయం ఇది బీసీల చిరకాల స్వప్నం ఈ నిర్ణయంతో బీసీలకు రాజకీయంగా మరింత ప్రాధాన్యత లభిస్తుందని బీసీల అభ్యున్నతికి కట్టుబడిన కాంగ్రెస్ ప్రభుత్వంనికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణలో బీసీ జనాభా అధికంగా ఉన్న నేపద్యంలో వారికి 42 శాతం రిజర్వేషన్ల కల్పించడం ద్వారా రాజకీయంగా సరైన ప్రాతినిధ్యం లభిస్తుంది. ఈ రిజర్వేషన్ల ప్రకటనకు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల ప్రాతినిధ్యం గణనీయంగా పెరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు చింతల శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మెర రవీందర్ రెడ్డి, జిల్లా సహకార కేంద్ర బ్యాంకు డైరెక్టర్ ఆలువాల కోటి బీసీ మండల అధ్యక్షుడు మార్గం మల్లేశం, మాతంగి అనిల్, డాక్టర్ నరసయ్య, బుర్ర తిరుపతి గౌడ్, మల్లేశం గౌడ్, కూన కొమురయ్య, వేదిరే విజేందర్, సంగు వేణు, దొగ్గలి ప్రదీప్, రాపోలు నవీన్, న్యాత నరేష్, కయ్యం సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలి

## పేట డీఎస్పీ ఎన్ లింగయ్య



**నేటి సాక్షి, నారాయణపేట, జూలై 12 :** నారాయణపేట జిల్లాలోని కోస్గి సర్కిల్ పరిధిలోని పోలీసు అధికారులకు డి.ఎస్.పి ఎన్ లింగయ్య డీఎస్పీ కార్యాలయంలో పెండింగ్ కేసులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో జరిగే నేరాల నియంత్రణపై దృష్టి సారించి పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. పెండింగ్ లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాను గ్రేవ్ కేసుల గురించి సిఐ, ఎస్ఐలను అడిగి తెలుసుకొని ఈ సందర్భంగా డి.ఎస్.పి మాట్లాడుతు గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ఏ విధంగా ఇన్వెస్టిగేషన్ చెయ్యాలి ఏ ఏ అంశాలు క్రోడికరించాలి తదితర అంశాల గురించి వివరించారు. ప్లాన్ ఆఫ్ యాక్షన్, ఎస్ఓపి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి, కేసులు ఛేదించాలి. కేసుల్లో శిక్షల శాతం పెంచాలి. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలి. పూర్తి పారదర్శకంగా కేసులో ఇన్వెస్టిగేషన్ చేయాలి. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్నికూలంకషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి. అక్రమ ఇసుక రవాణా, గంజాయి, గుట్కా, పేకాట పై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి సమూలంగా నిర్మూలించాలి. ఫోక్సో, ఎస్సీ ఎస్టీ, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి, 60 రోజుల్లో కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలి. ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని, ప్రతిరోజు కేసులను ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. కేసులను అన్ని కోణాలలో ఇన్వెస్టిగేషన్ చేసి కేసు ఫైనల్ చేయాలని సూచించారు. లాంగ్ పెండింగ్ కేసులు త్వరగా చేదించాలి అని తెలిపారు. సామాజిక అంశాలు అయిన సైబర్ నేరాలు డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాల పైన ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోస్గి సీఐ సైదులు, ఎస్ఐ లు విజయ్ కుమార్, బాలరాజు, స్టేషన్ రైటర్లు పాల్గొన్నారు.

# బకాయిల పట్ల మొద్దు నిద్ర నటిస్తున్న ప్రభుత్వం

## పెండింగ్ లో ఉన్న బకాయిల పట్ల మొద్దు నిద్ర నటిస్తున్న ప్రభుత్వం - పి డి ఎస్ యు




**నేటి సాక్షి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా :** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం హైదరాబాద్ జిల్లా, మేడ్చల్ - రంగారెడ్డి జిల్లాల ముఖ్యుల సమావేశం దిల్ సుఖ్ నగర్ లో నిర్వహించటం జరిగింది. ఈ సమావేశంకు హాజరైన పి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ సాంబ మాట్లాడుతూ ప్రజా పాలనా అంటూ రాష్ట్రంలో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వ తీరుగానే పాలన కొనసాగిస్తుందని, విద్యార్థులకు చెల్లించవలసిన స్కాలర్ షిప్ లు, ఫీజు రియంబర్స్మెంట్స్ గత ప్రభుత్వ పాలన నుండి పెండింగ్ లోనే ఉన్నాయని వాటిని విడుదల చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి ఎన్నో వినతులు విన్నవించిన పట్టించుకోవడంలేదని, పెండింగ్ బకాయిల పట్ల రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర నటిస్తుంది అని, విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్న ప్రభుత్వ విద్యాసంస్థల సమస్యలు అలాగే ఉన్నాయని, రెండు సంవత్సరాల పాలన పూర్తిగా వస్తున్న నేటికీ విద్యాశాఖ మంత్రి ని కేటాయించలేదని, విద్యార్థులకు రావాల్సిన బకాయిలు ఎనిమిది వేల కోట్ల పై చిలుకు పెండింగ్లో ఉన్నా వీటన్నిటిని గమనిస్తుంటే అసలు రాష్ట్ర ప్రభుత్వానికి విద్యారంగం పట్ల ఉన్న చిత్తశుద్ధి ఏంటో ప్రకటించాలని, స్కాలర్షిప్ల రియంబర్స్మెంట్ పట్ల నటిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని మేల్కొల్పేందుకు జూలై 15 16 17 తేదీలలో రాష్ట్ర విద్యార్థులంతా పోస్ట్ కార్డు ల ద్వారా మన సమస్యలు రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయాలని అందుకొరకు పోస్ట్ కార్డు ఉద్యమాన్ని విస్తృతంగా నిర్వహించి విజయవంతం చేయాలని వారు తెలిపారు. ఈ సమావేశంలో హైదరాబాద్ జిల్లా కార్యదర్శి కె గణేష్, మేడ్చల్ - రంగారెడ్డి జిల్లలా అధ్యక్షుడు ఎం సైదులు, హైద్రాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కే వంశీ, నాయకులు శ్రీకాంత్, అరుణ్, కార్తీక్, నాని, వీరేష్, శివుడు తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ల కోసం బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్

- కాంగ్రెస్ జిమ్మిక్కుల నుండి బీసీ లందరూ జాగ్రత్తగాపడాలి...
- రఘువీర్ యాదవ్ అడ్వకేట్ ధ్వజం




**నేటి సాక్షి, నారాయణపేట, జూలై 12 :** బీసీ రిజర్వేషన్ల పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం నాటకాలాడుతోందని కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్ విమర్శించారు. శనివారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. బీసీ బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్లో ఉండగా, రిజర్వేషన్లు పెంచుతూ ప్రభుత్వం తెచ్చే ఆర్డినెన్స్పై గవర్నర్ సంతకం పెడతారా? అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వం పంపించిన బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్లో ఉన్నప్పటికీ ఆ బిల్లుపై ఏమి తేల్చకుండా ఆర్డినెన్స్ తీసుకురావడంలో ఉన్న మతలబు ఏంటని ప్రశ్నించారు. బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి పూర్తి స్వేచ్ఛ ఆయా రాష్ట్రాలకు ఉందని నొక్కిచెప్పారు. అయినప్పటికీ, ఆర్డినెన్స్ పేరుతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కావాలనే బీసీలను మరోసారి మోసం చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ సర్కార్‌కి కనీస ఇంగిత జ్ఞానం లేదని, దాగుడుమూతలాడుతు బీసీల జీవితాలతో చెలగాటం ఆడుతూ వారిని రాజకీయాస్త్రాలుగా మార్చుకునే ప్రయత్నం చేస్తోందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వివిధ కులాలకు సంబంధించిన ప్రామాణిక గణాంకాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్లలో (ముస్లిం మైనారిటీ క్రిస్టియన్)) వివిధ కులాలకు సంబంధించిన గణాంకాలను రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు బయట పెట్టడం లేదని నిలదీశారు. రిజర్వేషన్లు కల్పించేందుకు ఒక ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసి రాష్ట్రంలో ఏ కులానికి సంబంధించిన జనాభా ఎంత ఉందో లెక్కలు తేలిస్తే న్యాయస్థానాల్లో వాదన నిలబడే అవకాశం ఉందని న్యాయవాది చెబుతున్నానని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన బుర్ర వెంకటేశం ఆధ్వర్యంలో కమిషన్ బాధ్యతలను ఎందుకు సరిగ్గా నిర్వర్తించలేదన్నారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం 50 శాతం దాటొద్దని, మరీ రేవంత్ సర్కారు బీసీలకు ఏ విధంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తుందని ప్రశ్నించారు. 2021లో వికాస్ కిషన్‌రావు వర్సెస్ మహారాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన కేసులో స్థానిక సంస్థల రిజర్వేషన్లకు సంబంధించి సుప్రీంకోర్టు మార్గదర్శకాలు స్పష్టంగా ఉన్నాయని గుర్తు చేశారు. ఎస్సీ, ఎస్టీలతో పాటు బీసీలకు 42శాతం రిజర్వేషన్ కేటాయించినప్పుడు 50 శాతానికి మించకూడదనే నిబంధనను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పాటించిందా? అని నిలదీశారు. రేవంత్‌రెడ్డి బీసీలను దగా చేసి ఓట్లు దండుకొనే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. బీసీలలో కి ముస్లిం మైనార్టీ వర్గాలను చేర్చడం వల్ల అసలైన బీసీలు అన్యాయమై పోతున్న సంగతిని బీసీ వర్గాలు గ్రహించాలని, బీసీలకు చెందాల్సిన రిజర్వేషన్ అవకాశాలన్నీ మైనార్టీ ముస్లిం వర్గాలు తన్నుకు పోతాయని ఇప్పటికైనా బీసీ సంఘాలు తేరుకొని జాగ్రత్త పడకపోతే చరిత్ర వారిని క్షమించదన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ రాహుల్ గాంధీ విజయం

## టిపిసిసి ఓబీసీ రాష్ట్ర వైస్ చైర్మన్ టిసి శ్రీనివాస్ ముదిరాజ్



**నేటి సాక్షి, దేవరకద్ర జులై 12 :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కేటాయించడం రాహుల్ గాంధీ విజయమని టి పి సి సి ఓ బి సి రాష్ట్ర వైస్ చైర్మన్ టిసి శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. దేవరకద్రలో శనివారం విలేకరుల విడుదల చేసిన ప్రకటనలో ఆయన ఈ విషయాన్ని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ , ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీహరి, బీసీ కార్పొరేషన్ చైర్మన్ శ్రీకాంత్ గౌడ్ తదితర బీసీ నాయకులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# 42 శాతం రిజర్వేషన్ కల్పించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు



**నేటి సాక్షి, నారాయణపేట,జులై 12 :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బి సి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఆర్డినెన్సు జారి చేయాలని తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించిన శుభ సందర్భంగా,తెలంగాణ రాష్ట్ర బి సి ల తరపున ,మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి గారికి,మంత్రివర్గానికి ప్రత్యేకమైన ధన్యవాదములను తెలియజేస్తున్నాం. అలాగే తెలంగాణ రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు కూడా 42 శాతం బి సి రిజర్వేషన్లకు సహకరించి, బి సి ల అభ్యున్నతికి సహకరించాలని కోరుతున్నాము.

# దేవాలయ ధర్మకర్తగా బాధ్యతలు స్వీకరించిన ప్రాణేష్ చారి





**నేటి సాక్షి, నారాయణపేట,జూలై 12 :** నారాయణపేట జిల్లా మక్తల్ శ్రీ శ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయ ధర్మకర్త గా బాధ్యతలు స్వీకరించిన ప్రాణేశ్ చారి గారిని శుక్రవారం మక్తల్ పట్టణంలో మంత్రి వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో సన్మానించారు. అదేవిధంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి.నర్సింహా గౌడ్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు గోవిందరావు అశోక్ గౌడ్ బండారి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# పేట డీఎంహెచ్వో కి ఘన సన్మానం




**నేటి సాక్షి, నారాయణపేట,జులై 12 :** పతంజలి యోగ సమితి నారాయణపేట వారి ఆధ్వర్యంలో విశ్వ మానవత సేవా సంస్థ వ్యవస్థాపకులు యోగా గురువు శ్రీ అల్లూరి శ్రీనివాస్ చౌదరి గారికి మరియు వైద్యులు ప్రకృతి ప్రేమికులు, ప్రతినిత్యం యోగా సాధకులు స్ఫూర్తిమంతులు శ్రీ డాక్టర్ జయచంద్రమోహన్ డిఎంహెచ్వో గారికి సన్మానం కార్యక్రమాన్ని శనివారం నాడు నిర్వహించారు. ఈ సన్మాన క్రమంలో యోగా సాధకులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..

12

ఆదివారం 13 జూలై 2025


# సుపరిపాలనలో తొలి అడుగు-ఇంటింటికి తెలుగు దేశం

**నెల్లేపల్లి గ్రామంలో 25 లక్షల ఎంపీ నిధులతో నూతనంగా ఏర్పాటుచేసిన సిసి రోడ్లను ప్రారంభించిన మంత్రులు గొట్టిపాటి సురేష్ కుమార్, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఎంపీ దగ్గుమళ్ళ, ఎమ్మెల్యేలు డాక్టర్ థామస్, గురజాల జగన్ మోహన్**



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల):** నెల్లేపల్లేలో ప్రజా ప్రతినిధులకు ఘనంగా స్వాగతం పలికిన పట్టిన కూటమి నాయకులు, కార్యకర్తలు, బ్రహ్మరథం పట్టిన నెల్లేపల్లి ప్రజలు ప్రజల వద్దకే ప్రజా ప్రతినిధులు వెళ్లి, స్థానికంగా నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్న మంత్రులు, ఎంపీ ఎమ్మెల్యేలు సీఎం చంద్రబాబు నాయుడు పాలనా దక్షత, కూటమి ప్రభుత్వం అందిస్తున్న సూపరిపాలన పై సంతృప్తి వ్యక్తం చేసిన నెల్లేపల్లి ప్రజలు కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని గంగాధర నెల్లూరు నియోజకవర్గంలోని జీడి నెల్లూరు మండలంలోని, నెల్లేపల్లి గ్రామంలో నిర్వహించారు. ఇందులో రాష్ట్ర మంత్రులు గొట్టిపాటి రవికుమార్, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, ఎమ్మెల్యేలు డాక్టర్ థామస్, గురజాల జగన్ మోహన్, చూడా ఛైర్పర్సన్ కఠారి హేమలత, చిత్తూరు నగర మేయర్ కుమారి అముద, టీడీపీ సీనియర్ నేతలు చల్లా బాబు, జీడి నెల్లూరు నియోజకవర్గం కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అంతకు ముందు జీడి నెల్లూరుకు చేరుకున్న రాష్ట్ర మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలకు జీడీ నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ నేతృత్వంలో..ఆ నియోజకవర్గం టిడిపి, జనసేన, బిజేపి నాయకులు, కార్యకర్తలు, పుష్పాలు, పళ్ళు, కూరగాయల తో తయారుచేసిన అతిభారీ గజమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం 25 లక్షల ఎంపీ నిధులతో నెల్లేపల్లి గ్రామం, నెల్లేపల్లి దళిత వాడాలో నూతనంగా నిర్మించిన సి.సి.రోడ్లను ప్రారంభించారు మంత్రులు, ఎంపీ,ఎమ్మెల్యేలు తర్వాత నెల్లేపల్లి గ్రామంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని, గడపగడపకు వెళ్లారు. సుపరిపాలనలో తొలి అడుగుకు సంబంధించిన కరపత్రాలను పంచుతూ.. ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన మంచి పనుల గురించి ప్రజలకు వివరించారు. ప్రజాసంక్షేమం కోరి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. అదే సమయంలో స్థానికంగా నెలకొన్న సమస్యల గురించి అడిగి తెలుసుకుని, వాటికి అక్కడికక్కడే పరిష్కార మార్గాలను చూపారు. ప్రజల వద్దకే ప్రజా ప్రతినిధులు రావడంతో.. నెల్లేపల్లి ప్రాంతం ప్రజలతో క్రిక్కిరిసింది. ప్రజానికం కూడా వారి రాకను సాదరంగా ఆహ్వానించి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలనలో తాము ప్రశాంతంగా ఉన్నామంటూ ప్రజాప్రతినిధులకు తెలియజేశారు. ఇందుకు స్పందించిన రాష్ట్ర మంత్రులు గొట్టిపాటి సురేష్ కుమార్, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే డాక్టర్ థామస్.. భవిష్యత్తులో గంగాధర నెల్లూరు రూపురేఖలను మార్చేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు. ప్రజల జీవన ప్రమాణాల పెంచేందుకు సీఎం చంద్రబాబు నాయుడు కొత్త సంస్కరణలను తీసుకురానున్నట్లు వారి వెల్లడించారు. పల్లె ప్రాంతాల ప్రగతి తమ ముందున్న ప్రథమ కర్తవ్యం అని, సీఎం చంద్రబాబు నేతృత్వంలో పనిచేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఆ ప్రాంత ప్రజలను కోరారు.

# మహాభారత వార్షిక ఉత్సవాల్లో ప్రేక్షకులను అలరించిన భీష్మ ప్రతిజ్ఞ



**నేటి సాక్షి రామచంద్రపురం :** మండలంలోని చుట్టుగుంట రామాపురంలో వెలసిన శ్రీ ద్రౌపది సమేత శ్రీ ధర్మరాజు మహాభారత వార్షిక బ్రహ్మోత్సవాలల్లో భాగంగా రెండోవ రోజు శనివారం భీష్మ ప్రతిజ్ఞ అనే హరికథను భాగవతారాణి అనసూయ ప్రేక్షకులకు కన్నులు కట్టినట్లు వర్ణించింది తండ్రి చెంతనుడికి వివాహం చేయనప్పుడు భీష్మాచారి చేసిన భీష్మమైన ప్రతిజ్ఞను ప్రేక్షకులను ఆకట్టుకుని తన గానంతో పాటు నాట్యం చేస్తూ ఎంతగానో అలరించింది ముందుగా అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు ఆలయ నిర్వాహకులు అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు ఈ హరికథా కార్యక్రమంలో

# రాజమ్మకు..అంతిమ వీడ్కోలు



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** సిపిఎం పార్టీ సీనియర్ నేత, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి గారి మాతృమూర్తి కందారపు రాజమ్మకు అశ్రు నయనాలతో కుటుంబసభ్యులు శనివారం సాయంత్రం అంతిమ వీడ్కోలు పలికారు. అనారోగ్యంతో బాధపడుతూ తిరుపతి లోని సిమ్స్ ఆస్పత్రిలో శుక్రవారం మధ్యాహ్నం మృతి చెందిన రాజమ్మ భౌతికకాయాన్ని సుందరయ్య నగర్ లోని వారి స్వగృహంలో సందర్శనార్థం ఉంచారు. ఈ సందర్భంగా పూతలపట్టు ఎమ్మెల్యే కె మురళీమోహన్, మాజీ ఎమ్మెల్సీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి, చంద్రగిరి వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, టిటిడి పాలక మండలి సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, తిరుపతి డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ, సిపిఎం తిరుపతి జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, చిత్తూరు జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు,సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి, సిపిఐ (ఎంఎల్ ) జిల్లా కార్యదర్శి రాయపనేని హరికృష్ణ, రిపబ్లిక్ ఎన్ పార్టీ దక్షిణాది రాష్ట్రాల ఇన్చార్జ్ అంజయ్య, తెలుగుదేశం పార్టీ నేత మబ్బు దేవ నారాయణ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, 'మేనేజర్' సిఎస్ ప్రసాద్, రజక కార్పొరేషన్ డైరెక్టర్ మధు , వివిధ పార్టీల నేతలు

# నకిలీ విత్తనాల నిందితుడి పై పిడి యాక్ట్



**నేటి సాక్షి కొమరం భీమ్ ఆసిఫాబాద్ ప్రతినిధి జులై 12 :** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో నకిలీ పత్తి విత్తనాలు సరఫరా చేయడంలో ప్రధాన నిందితుడిగా ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన గోరంట్ల సురేష్ బాబు పై పిడి యాక్ట్ అమలు చేసినట్లు జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్ ఈరోజు ఒక ప్రకటన లో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ప్రకాశం జిల్లా ఇంకొల్లు మండల్ భీమవరం కు చెందిన గోరంట్ల సురేష్ బాబు, (తండ్రి పేరు పూర్ణచంద్రరావు, వయసు 46 సంవత్సరాలు, కులం కమ్మ, వృత్తి: వ్యవసాయము,) అను వ్యక్తి నకిలీ విత్తనాలు సరపరా పలు కేసుల్లో కీలకమైన నిందితుడిగా వున్నట్లు ఎస్పీ. తెలిపారు. పలు సందర్భాల్లో అసిఫాబాద్ జిల్లాలోని చింతల మానెపల్లి మండలం, బెజ్జూర్ మండలం, సిర్పూర్-టి మండలం మరియు అసిఫాబాద్ మండలలో 2018 నుండి 2025 వరకు పలు కేసులు నమోదు చెసినప్పటికి, మళ్లీ అనతికాలంలోనే నకిలీ విత్తనాలను సరపరా చేస్తూ, అమాయకపు ప్రజలను మోసాలు చేస్తూ తీవ్రమైన నేరాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. ఇలాంటి అలవాటు పడిన నిందితుడి వల్ల ప్రజలకు ముప్పు కలుగుతుందనే ఉద్దేశ్యంతో ఇతని నేరాలు శాశ్వతంగా చెక్ పెట్టడానికి పి.డి యాక్ట్ అమలు చేసి నిందుతుడిని కౌటాల ఇన్స్పెక్టర్ ముత్యం రమేశ్ ఆధ్వర్యంలో హైదరాబాదు చంచల్ గూడ సెంట్రల్ జైలు తరలించినట్లు తెలిపారు.జిల్లాలో ప్రజలను మోసాల గురి చేస్తూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించబోమని జిల్లా ఎస్పీ. ఈసందర్భంగా హెచ్చరించారు. జిల్లాలో ఉన్న రౌడి షీటర్స్ పై పాత కేసులలో ఉన్న నెరస్థులపై నిత్యం పోలీస్ నిఘా ఉంటుందని, గతంలో పలు కేసులల్లో నిందుతులగా ఉండి తరచు నేరాలకు పాల్పడే వారిపై పిడి యాక్ట్ అమలు చేయడం జరుగుతుందని హెచ్చరించారు

# బీసీలకు రిజర్వేషన్ల అమలుపై గోవర్ధన్ నాయి హర్షం

**దేవరకద్ర మండలం సోషల్ మీడియా కన్వీనర్ గోవర్ధన్ నాయి**



**నేటి సాక్షి, దేవరకద్ర జులై 12 :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై దేవరకద్ర మండల సోషల్ మీడియా ఇన్చార్జి గోవర్ధన్ నాయి హర్షం వ్యక్తం చేశారు. దేవరకద్రలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు.తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం చారిత్రాత్మక నిర్ణయం అని ఆయన అన్నారు. దీంతో రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నద న్నారు.బీసీ రిజర్వేషన్ల అమలుకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం హర్షనీయమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మకంగా 42 శాతం బీసీ రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికల వైపు అడుగుపెట్టడం ఒక విప్లవాత్మక నిర్ణయం అని గోవర్ధన్ నాయి అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ అగ్రనేత శ్రీ రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో చేసిన "జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు పెంచాలి" అన్న డిమాండ్‌ను దేశంలో తొలిసారిగా తెలంగాణ రాష్ట్రంలోనే అమలు చేస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు. బిసి డిక్లరేషన్ సభలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తానని ఇచ్చిన మాట ప్రకారంగా మాట నిలబెట్టు కునేందుకు ఈ చారిత్రాత్మక నిర్ణయాన్ని అమలు పరచేందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, అలాగే మంత్రివర్గ వర్గ సభ్యులందరికీ మరియు స్థానిక గౌరవ దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డిలకు పేరు పేరునా గోవర్ధన్ నాయి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# ఆశ్రమ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తరలింపు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**నేటి సాక్షి, కోటపల్లి:** కోటపల్లి మండల కేంద్రంలో గల ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థినులపై పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎ. అశోక్ అసభ్యంగా ప్రవర్తించారని ఆరోపణ మేరకు చర్యలలో భాగంగా ఆసిఫాబాద్ బాలుర వసతి గృహానికి తరలించినట్లు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆశ్రమ ఉన్నత పాఠశాల బాలికలపై అసభ్యంగా ప్రవర్తించిన ప్రధానోపాధ్యాయుడిని పాఠశాల నుండి తొలగించాలని ఆ పాఠశాల 9, 10 తరగతుల విద్యార్థులు నిరసన తెలుపగా దర్యాప్తుకు చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. దర్యాప్తు అధికారులు ఉపాధ్యాయులు, వాచ్‌మెన్, విద్యార్థులతో విచారణ జరుపగా, ప్రధానోపాధ్యాయుడు తమతో ప్రవర్తించే విధానంపై వివరణ ఇచ్చారని, ఉపాధ్యాయులు తమ వివరణలో ప్రధానోపాధ్యాయుడు విద్య విషయంలో కఠినంగా ఉంటారని, విద్యార్థులతో స్నేహపూర్వకంగా ఉంటారని, మహిళా సిబ్బంది పట్ల దురుసుగా ప్రవర్తించినట్లు ఆరోపణలు లేవని తెలుపగా, వాచ్‌మెన్ దుష్ప్రవర్తన గురించి తనకు తెలియదని వివరించినట్లు తెలిపారు. ఒక మహిళా ఉద్యోగి విద్యార్థుల మాదిరిగానే దురుసుగా ప్రవర్తించారని తెలిపారు. బాలికల వివరణను పరిగణన లోకి తీసుకుని సదరు ప్రధానో పాధ్యాయుడిని వెంటనే మంచిర్యాల జిల్లా నుండి ఆసిఫాబాద్ జిల్లాలోని బాలుర వసతి గృహానికి తరలించడం జరిగిందని, కోటపల్లి పాఠశాలలో పూర్తి అదనపు ప్రధానోపాధ్యాయుడిగా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని నియమించడం జరిగిందని తెలిపారు. విద్యార్థుల కోరిక మేరకు, విద్యార్థుల భద్రత కోసం మహిళా ఉపాధ్యాయురాలిని సంక్షేమ అధికారిగా నియమించడం జరిగిందని తెలిపారు. ఈ విషయంపై నిష్పాక్షికమైన, వివరణాత్మక దర్యాప్తు నిర్వహించడానికి ఒక మహిళా జిల్లా అధికారి, జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి- ఆసిఫాబాద్‌ను విచారణ అధికారిగా నియమించడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయమై



ప్రధానో పాధ్యాయుడు తన వివరణలో స్థానిక నాయకులు తనను డబ్బు కోసం బ్లాక్ మెయిల్ చేశారని, ఇవ్వకపోవడం తో సస్పెన్షన్ చేస్తామని బెదిరించి ఆందోళనను ప్రేరేపించారని తెలిపారు

# విద్యార్థులకు అందుతున్న వసతులపై సమగ్రంగా ఆరా

**తంగడపల్లి ప్రాథమిక పాఠశాలను సందర్శించిన గ్రామ పంచాయతీ కార్యదర్శి శేఖర్ మరియు చేవెళ్ల బజరంగ్‌దళ్ శ్రీ పాల్**

**నేటి సాక్షిన్యూస్ చేవెళ్ల :** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం,తంగడపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను పరిశీలించిన తంగడపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి శేఖర్ మరియు చేవెళ్ల బజరంగ్‌దళ్ శ్రీ పాల్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ పాఠశాల ప్రిన్సిపాల్‌ను కలుసుకుని విద్యార్థులకు అందుతున్న వసతులపై సమగ్రంగా ఆరా తీశారు.విద్యార్థులకు మరిన్ని వసతుల అవసరం ఉందా? ప్రస్తుతం ఉన్న వసతులు సరిపోతున్నాయా? అనే అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. తరువాత వారు మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులు, టీచర్లతో కలిసి భోజనం చేశారు. అందిస్తున్న సన్నబియ భోజనం రుచిగా ఉందని అభిప్రాయపడ్డారు. రోజూ ఇలాగే భోజనం అందుతుందా? అన్నది కూడా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల అభిప్రాయాల ఆధారంగా భోజన నాణ్యతను పరిశీలించారు. బోధన పద్ధతులు, ఉపాధ్యాయుల బోధన ప్రమాణంపై విద్యార్థులను ప్రశ్నించి, తగిన అవగాహన తీసుకున్నారు. ఉపాధ్యాయుల సంఖ్య సరిపోతుందా? విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారా? అనే అంశాలపైనా సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య ఉపాధ్యాయులు అనసూజ రామచంద్రయ్య తంగడపల్లి



గ్రామ పంచాయతీ కార్యదర్శి జి శేఖర్ చేవెళ్ల బజరంగ్‌దళ్ సభ్యులు గొంగుపల్లి శ్రీ పాల్ కరోబార్ జంగయ్య .గ్రామ చిన్నలు గ్రామ పెద్దలు విద్యార్థులు పాల్గొన్నారు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
ఆదివారం
13 జూలై 2025



# చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి పార్టీ నేతల కృతజ్ఞతలు

**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** ఉమ్మడి చిత్తూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల్లో పదవులు పొందిన చంద్రగిరి నియోజక వర్గం నేతలు తమకు సిఫార్సు చేసిన పార్టీ ఇన్ చార్జి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. తమకు పదవులు రావడానికి సిఫార్సు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటి వరకు సామాన్య కార్యకర్తగా పనిచేసిన తమకు జిల్లా పార్టీలో అవకాశం కల్పించినందున బాధ్యతతో పనిచేస్తామన్నారు. పల్లెల్లో పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమించి పని చేస్తా మన్నారు. పార్టీ కార్యక్రమాలను జనంలో కి తీసుకు వెళ్లి ప్రభుత్వ వ్యతిరేఖ విధానాలను ఎండగట్టడానికి సిద్ధంగా వున్నామని చెప్పారు. అనంతరం చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్షంలో బాగా పని చేసినపుడే నాయకత్వ లక్షణాలు బయటపడతాయని, భవిష్యత్తులో రాజకీయంగా ఎదగడానికి అవకాశం కలుగుతుందన్నారు. జగనన్న సైనికులుగా పనిచేసే అవకాశం కలిగి నందుకు అందరూ గర్వించాలని, కూటమి పార్టీలన్నీ జతకట్టినా సరే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ఏమీ చేయలేరన్న విషయం ప్రజలకు తెలిసేలా పోరాడాలన్నారు కృతజ్ఞతలు తెలిపిన వారిలో తిరుపతి రూరల్ ఎంపిపి మూలం చంద్రమోహన్ రెడ్డి, మాజీ ఎంపిపి చిల్లమంద ముని కృష్ణయ్య,మల్లారపు



శ్రీరాములు, మల్లె మొగ్గలు ఉమాపతి, సుధా యాదవ్, శివశంకర్ రాజు, కట్టమంచి శెల్వరాజ్, యోగానంద రెడ్డి, నారాయణ రెడ్డి, ముని రాజారాయలు, మల్లారపు వాసు తదితరులు ఉన్నారు తిరుపతి రూరల్, ఎర్రావారి పాళెం మండలాలకు చెందిన పార్టీ నేతలు పాల్గొన్నారు.

# చంద్రబాబు హామీలకు లేదు ష్యూరిటీ-మోసాలే గ్యారెంటీ

- ప్రజల్లోకి కూటమి ప్రభుత్వ మోసాలనుఎండగడదాం..
- వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి

**నేటి సాక్షి అన్నమయ్య జిల్లా ప్రతినిధి :** ప్రభుత్వ మెడలు వంచుదాం.. ఎన్నికల హామీలను అమలు చేయిద్దాం ఘనంగా జరిగిన గాలివీడు మండల స్థాయి రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో సమీక్షా సమావేశం ఉత్సాహంగా భారీగా పాల్గొన్న కార్యకర్తలు, నాయకులు, అభిమానులు. బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ.. రీకాలింగ్ చంద్రబాబూస్ మ్యానిఫెస్టో కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలి మాజీ ఎంఎల్ఏ రమేష్ కుమార్ రెడ్డి, జెడ్ పి మాజీ చైర్మన్ సుగవాసి బాల సుబ్రమణ్యం మండల,గ్రామ నాయకులతో కలసి పార్టీ శ్రేణులకు దిశ నిర్దేశం చేసిన వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి చంద్రబాబు హామీలకు ష్యూరిటీ లేదని, మోసాలే గ్యారెంటీ అని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శనివారం గాలివీడులో మండల కన్వీనర్ మిట్టపల్లె యదుభూషన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన గాలివీడు మండల స్థాయి రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో సమీక్షా సమావేశంలో మాజీ ఎంఎల్ఏ, హిందూపురం వైఎస్ఆర్ సిపి పరిశీలకులు రమేష్ కుమార్ రెడ్డి, జెడ్ పి మాజీ చైర్మన్ సుగవాసి బాల సుబ్రమణ్యం, మాజీ ఎంపీపీ జల్లా సుదర్శన్ రెడ్డి,మండల ,గ్రామ నాయకుల తో కలసి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. మండలంలోని వైఎస్ఆర్ సిపి కమిటీలు, అనుబంధ విభాగాలు,సర్పంచ్ లు,ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలుకు రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ఇవ్వడం లేదని, 50 ఏళ్లకే పింఛన్ ఇవ్వడం లేదని, జాబ్ క్యాలెండర్ విడుదల చేయకుండా, ఉద్యోగాలు కల్పించకుండా, నిరుద్యోగ భృతి చెల్లింకుండా యువతను దగా చేశారన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ పేదల కోసం పనిచేసి ప్రజల హృదయాలలో శాస్వితంగా నిలిచారన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి “రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో పేరిట ఒక వినూత్న ప్రచార కార్యక్రమాన్ని ప్రకటించారన్నారు. టీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం 2024 ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలు, సూపర్ సిక్స్ పథకాల అమలు విఫలమైందని ప్రజలకు తెలియజేయడమే ఈ కార్యక్రమ లక్ష్యమన్నారు. కూటమి ప్రభుత్వ పద్నాలుగు నెలల పాలనలో ప్రజలకు జరుగుతున్న నష్టాన్ని, మోసాన్ని వివరించాలన్నారు. మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ శ్రీకారం చుట్టిన బాబు ష్యూరిటీ- మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని గ్రామ నాయకులు, కార్యకర్తలతో కలిసి మండల నాయకులు ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమాన్ని పూర్తి క్రమశిక్షణతో నిర్వహించి గాలివీడు మండలాన్ని ఆదర్శంగా నిలపాలన్నారు. ప్రజలకు చేరువయ్యేందుకు



QR కోడ్ స్కాన్ విధానాన్ని ఉపయోగించాలని, ఈ QR కోడ్‌ను స్కాన్ చేసి, ఒక బటన్ నొక్కితే చంద్రబాబు నాయడు మేనిఫెస్టో వివరాలు, మరో బటన్ నొక్కితే కూటమి వాగ్దానాలు నెరవేరకపోవడం వల్ల ఒక్కో కుటుంబం ఎంత నష్టపోయిందో లెక్కలు, వివరాలు చూపిస్తాయని శ్రీకాంత్ రెడ్డి వివరించారు.

### జగన్ 2.0 మోడ్ లో కార్యకర్తలు, నాయకుల కు పెద్దపీట

జగన్ 2.0 మోడ్ లో కార్యకర్తలకు, నాయకులకు పెద్దపీట వేయడం జరుగుతుందని శ్రీకాంత్ రెడ్డి స్పష్టం చేశారు. తనను ఆదరిస్తున్న కార్యకర్తలు, నాయకులు మేలుకు జీవితాంతం ఋణపడి వుంటానని,వారి కష్ట నష్టాలలో పాలు పంచుకుంటానన్నారు. వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలకు, నాయకులకు ఏ ఇబ్బంది జరిగినా తోడుగా నిలుస్తానన్నారు. ఏ గ్రామమంలోనైనా మన పార్టీ వారు ఇబ్బందిపడితే మనమందరం ఏకమవుదామన్నారు. మాజీ ఎంఎల్ఏ రమేష్ కుమార్ రెడ్డి,జెడ్ పి మాజీ చైర్మన్ సుగవాసి బాలసుబ్రమణ్యం తదితర నాయకులుమూ కార్యకర్తలకు తోడుగా వుంటామన్నారు.

### రాబోయే ఎన్నికలలో వైఎస్ఆర్ సిపి జెండా రెపరేపలాడాలి

రాబోయే ఏ ఎన్నికలలో నైనా ప్రతి చోటా వైఎస్ఆర్ సిపి జెండా రెపరేపలాడాలన్నారు. పార్టీని బలోపేతం చేసుకుందామన్నారు చంద్రబాబుది సూపర్ సిక్స్ పాలన కాదు... మోసపు పాలన: మాజీ ఎంఎల్ఏ రమేష్ కుమార్ రెడ్డి చంద్రబాబుది సూపర్ సిక్స్ పాలన కాదు...మోసపు పాలన అని మాజీ ఎంఎల్ఏ, హిందూపురం పరిశీలకులు రమేష్ కుమార్ రెడ్డి ధ్వజమెత్తారు. ఎన్నికలలో చెప్పిన ఏ హామీని ఏడాది దాటినా అమలు చేయలేదన్నారు.తల్లికి వందనం కూడా వైఎస్ఆర్ సిపి పోరాటాలతోనే ,నిరసనలతోనే చంద్రబాబు అమలు చేశారన్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగలేదంటూనే యోగా కార్యక్రమానికి రూ 300 కోట్లు, రూ 250 కోట్లతో హెలికాప్టర్ కొన్నారని ఆయన దుయ్యబట్టారు. మంత్రి నారాలోకేశ్ అవినీతి పెరిగిపోతోందని, చంద్రబాబుకు ఇవే చివరి ఎన్నికలు అవుతాయన్నారు. అమరావతి నిర్మాణంపై ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలి: జెడ్ పి మాజీ చైర్మన్ సుగవాసి బాల సుబ్రమణ్యం రాజధాని అమరావతి నిర్మాణంపై ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని జెడ్ పి మాజీ చైర్మన్ సుగవాసి బాల సుబ్రమణ్యం డిమాండ్ చేశారు. చంద్రబాబు ప్రజలందరినీ మోసం చేస్తున్నారన్నారు. మాతండ్రి సుగవాసి పాల కొండ్రాయుడు గతంలో రాయచోటి మార్కెట్ యార్డ్ లో జరిగిన సమావేశంలో చంద్రబాబు సమక్షంలోనే వైఎస్ఆర్ కుటుంబంతో తమకు సన్నిహిత సంబంధం ఉంది.. వాళ్ళను ఎప్పుడూ విమర్శించనని చెప్పారని ఆయన గుర్తుచేశారు.ఎన్నికల సమయంలో చంద్రబాబు సంపద సృష్టిస్తారని చెప్పారని,అది ప్రజల కోసం కాదు..వారి కుటుంబ సభ్యుల కోసం సంపద సృష్టించుకుంటున్నారన్నారు. కూటమి నేతలు ప్రజల నుంచిసొమ్మును దోచుకుంటుండడం వల్లే ప్రభుత్వానికి తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు

### హెూరెత్తిన జై జగన్ నినాదాలు..

సమావేశం ప్రారంభం నుంచి ముగిసేంతవరకూ జై జగన్ నినాదాలతో సభ హెూరెత్తింది ఘనంగా నిర్వహించిన గాలివీడు మండల స్థాయి రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో సమీక్షా సమావేశం గాలివీడు మండలంలో రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో సమీక్షా సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొన్నారు.రీకాలింగ్ చంద్రబాబూస్ మ్యానిఫెస్టో ను విజయవంతం చేస్తామని స్పష్టం చేశారు

# కార్యకర్తలకు అండగా ఉండే నాయకుడు పొంగులేటి

### జిల్లా కాంగ్రెస్ నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి

**నేటి సాక్షి పాలేరు జూలై 12 :** ప్రజలకు,కార్యకర్తలకు కష్టకాలంలో అండగా ఉండే నాయకుడు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ,గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అని జిల్లా కాంగ్రెస్ నాయకులు, బీరోలు సొసైటీ చైర్మన్ రామసహాయం నరేష్ రెడ్డి అన్నారు. తిరుమలాయపాలెం మండలంలోని రాజారం గ్రామంలో బిఆర్ఎస్ కి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పాలేరు ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణతో కలిసి కాంగ్రెస్ కండువా కప్పి కాంగ్రెస్ లోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డబ్బులు శాశ్వతం కాదని, ప్రజల గుండెల్లో చోటు సంపాదించడమే కొండంత బలం అని ఆయన అన్నారు.చావా శివరామకృష్ణ మాట్లాడుతూ మంత్రి పొంగులేటి శ్రీనన్న నియోజకవర్గ అభివృద్ధి కోసం అనేక సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారన్నారు.కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న జనరంజక పాలనతో ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు..బిఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో మాజీ వార్డు సభ్యులు సామ శ్రీనివాస రెడ్డి, మద్ది మోహన్ రెడ్డి, మద్ది రాజిరెడ్డి, ఎల్ఐసి శ్రీనివాస రెడ్డి, సామ చెన్నారెడ్డి,మరికొన్ని కుటుంబాలు ఉన్నాయి.ఈ



కార్యక్రమంలో మద్దులపల్లి ఏఎంసి వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గంద్ర గోపాలరావు, యువజన కాంగ్రెస్ నాయకులు మందుల రాజీవ్, గుండాల నాగరాజు, సామ మసిరెడ్డి, గుండాల మల్లయ్య, పేర్ల నాగయ్య,గుండాల సైదులు, పేర్ల బక్కయ్య, రంగాపురం వీరన్న, మందుల నాగయ్య, వెంకన్న, చంద్రారెడ్డి, నర్సిరెడ్డి, రామిరెడ్డి, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# కథా సంపుటి “వెలుగుల వెనుక” పుస్తక ఆవిష్కరణ




**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** తెలంగాణ అభ్యుదయ రచయితల సంఘం, నవ చేతన పబ్లిషింగ్ హౌస్ ప్రచురించిన వేల్పుల నారాయణ రాసిన కథా సంపుటి “వెలుగుల వెనుక” పుస్తక ఆవిష్కరణ,పరిచయ కార్యక్రమం శనివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో సిపిఐ, ఏఐటియుసి ఆద్వర్యంలో జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, సిపిఐ నగర కార్యదర్శి కనకరాజు,రచయిత వేల్పుల నారాయణ పుస్తకాలను ఆవిష్కరించారు. సందర్భంగా మాట్లాడుతూ... ఇట్టి పుస్తకం లో రచయిత వేల్పుల నారాయణ సింగరేణి లో కార్మికుల కష్టాలను, వారి హక్కుల సాధన కోసం నిర్వహించిన పోరాటాలను వివరించారని, ఇట్టి పుస్తకం కార్మికులు, కవులు , కళాకారులు ఆదరించి చదవాలని పేర్కొన్నారు.ఇంకా ఈ పుస్తక పరిచయ కార్యక్రమం లో సిపిఐ, ఏఐటియుసి నాయకులు తాళ్ళపెల్లి మల్లయ్య, మాటేటి శంకర్, తొడుపునూరి రమేశ్, కుమార్, టి.ఆర్.సుందర్ రాజ్, ఎజ్జ రాజయ్య, ఎన్.రామక్రిష రావు, పడాల కనకరాజు, బూడిద మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

# సైబర్ నేరాలపై అవగాహన

### - ఎస్సై బి. సౌజన్య



**నేటి సాక్షి, బెజ్జంకి:** బెజ్జంకి పోలీస్ స్టేషన్ ఎస్ఐ బి. సౌజన్య ఆధ్వర్యంలో స్పెషల్ పార్టీ మరియు బీఎస్ సిబ్బందితో కలిసి బేగంపేట గ్రామంలోని ప్రధాన వీధులపై గస్తీ నిర్వహించారు. నంబర్ లేని వాహనాలపై తనిఖీలు జరిపి, ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిన అవసరాన్ని గ్రామస్తులకు వివరించారు.ఈ సందర్భంగా ఎస్ఐ సౌజన్య మాట్లాడుతూ, ప్రస్తుతం పెరిగిపోతున్న సైబర్ నేరాలు, చిన్నపిల్లలు గంజాకు బానిస కావడం వంటి అంశాలపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. “పిల్లలు గంజా వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడటం వల్ల వారి భవిష్యత్తును నాశనం అవుతుందని, పిల్లల పట్ల కుటుంబ సభ్యులు బాధ్యతగా ఉండాలని సూచించారు.అలాగే గ్రామాల్లో దొంగతనాలు, ఆన్‌లైన్ మోసాలను అరికట్టేందుకు ప్రతి వీధిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, నంబర్ లేని వాహనాలు నడపరాదని, హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని, మద్యం మత్తులో వాహనాలు నడపరాదని హెచ్చరించారు. రాబోయే స్థానిక సంస్థల (లొకల్ బాడీ) ఎన్నికల దృష్ట్యా ఎలాంటి సామాజిక ఉద్రిక్తతలు తలెత్తకుండా, సామరస్యంగా ఎన్నికలు జరిగేలా అందరూ సహకరించాలని ఆమె కోరారు. ఎన్నికల సమయంలో ఎవరైనా గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది శ్రీనివాస్, సునీల్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# కలిగిరికొండ ఆలయంలో శాంతి కల్యాణం, గరుడ సేవ

### శనివారం ఘనంగా జలాధివాసములు, స్నపనం



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** చిత్తూరు జిల్లా కలిగిరికొండ శ్రీ కలిగిరి వేంకటేశ్వర స్వామి ఆలయంలో మండలాభిషేకం సందర్భంగా జూలై 13న ఉదయం 06.00 - 07.30 గం.ల వరకు పుణ్యాహం, పూర్ణాహుతి జరుగనుంది. అటు తర్వాత ఉదయం 07.55 - 08.20 గం.ల వరకు ఉత్సవమూర్తిగా కళావాహనం, స్నపన తిరుమంజనం, అలంకారం చేపడుతారు. ఉదయం 11.00 గం.లకు శాంతి కల్యాణం వైభవంగా జరుగనుంది. ఉత్సవ మూర్తులను ముస్తాబు చేసి మేళతాళాల నడుమ కల్యాణ వేదికపైన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేంకటేశ్వర స్వామి వారు ఆశీనులుకానున్నారు. పండితుల మంత్రోచ్చరణలు, భక్తుల గోవిందనామ స్మరణలతో ఆలయం భక్తి పారవశ్యంతో నిండిపోనుంది. మాంగల్యధారణ, ముత్యాల తలంబ్రాల క్రతువులను భక్తి శ్రద్ధలతో నిర్వహించనున్నారు. అనంతరం సాయంత్రం 05.00 - 06.30 గం.ల మధ్య శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేంకటేశ్వర స్వామి వారు గరుడ సేవపై ఊరేగించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించనున్నారు. మండలాభిషేకం సందర్భంగా జూలై 12వ తేదీ శనివారం ఉదయం 08.00 - 12.00 గం.ల వరకు పుణ్యాహం, ఉత్సవమూర్తికి చతుర్థశ కళశ స్నపనం, పంచగవ్య క్షీర, జలాధివాసములు, అధివాసాంగ హెూమం చేపట్టారు. సాయంత్రం 05.30 - 08.30 గం.ల వరకు సర్వదైవత్యం, హెూమం, మహాశాంతి హెూమం, ధాన్యాధివాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈవో శ్రీమతి వరలక్ష్మీ, టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీ దిలీప్, అర్చకులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# హత్య కేసులో నిందితుల అరెస్ట్

**ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాంనరసింహ రెడ్డి**



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి: ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** ధర్మపురి మండలం ధోనూర్ గ్రామానికి చెందిన గొల్లెన రవి మరియు గొల్లెన నాగరాజు ల యొక్క కుటుంబాలు గత కొన్ని సంవత్సరాలు నుండి పక్క పక్కన నివసిస్తున్నాయి. ఈ రెండు కుటుంబాల మధ్య ఇంటి స్థలం గెట్టు విషయంలో గొడవలు జరుగుతుండేవి. అయితే ఈమధ్య మృతుడు గోల్లెన రవి కొత్త ఇంటి ఇంటి నిర్మాణం చేపట్టినాడు ఇందుకై పిల్లర్లు కూడా వేశాడు. అయితే గొల్లెన నాగరాజు, గొల్లెన రవి చేపడుతున్న ఇల్లు నిర్మాణం తప్పుగా కడుతున్నారని ఖని బండను వదిలిపెట్టి కట్టాలని రెండు మూడుసార్లు హెచ్చరించాడు. అయితే గొల్లెన రవి చెప్పిన వినకుండా ఇంకా ఇంటి నిర్మాణం కొనసాగిస్తున్నాడని మనసులో పెట్టుకొని, తేదీ 10-7-2025 రోజున రాత్రి 8:30 ప్రాంతంలో గొల్లిన రవి, అతని భార్య లక్ష్మి మరియు అతని కొడుకు విష్ణు లు ఇంటి నిర్మాణం కోసం మాట్లాడుకుంటున్న సమయంలో ఇంటి పక్కనే ఉన్న గొల్లెన నాగరాజు, అతని తల్లి అమ్మక్క, తండ్రి బక్కయ్య మాటలు విని ఎలాగైనా గోల్లెన రవిని చంపితే కానీ ఇట్టి సమస్యకి పరిష్కారం దొరకదు అని గొల్లెన రవిని చంపాలని తన ఇంట్లో నుంచి కత్తి తీస్కొని కోపంతో గొల్లెన రవి ఇంటికి వెళ్లి మద్యలో కల్పించుకొని ఇంటి సరిహద్దు గొడవ ఉండగా మీరు ఎట్లా ఇంటి సరిహద్దు పక్క నుంచి పిల్లర్ గుంతలు తవ్వినారు అని వారితో గొడవపడి దాడికి దిగి తనతో తెచ్చుకున్న కత్తితో గొల్లెన రవిని కడుపులో పొడిచినాడు మరియు గొల్లెన నాగరాజు కొడుకు విష్ణుని కత్తితో దాడి చేయగా అతడి చేయి కి కోసుకు పోయింది. చికిత్స కోసం గొల్లెన రవిని జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అప్పటికే చనిపోయడని వైద్యులు తెలిపారు . దర్యాప్తులో భాగంగా ఈరోజు నిందితులు గొల్లెన నాగరాజు, గొల్లెన అమ్మక్క, గొల్లెన బక్కయ్యలను అదుపులోకి తీసుకొని వారి నుంచి హత్యకు ఉపయోగించిన కత్తిని స్వాధీనపరచుకొని నిందితులను మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచి రిమాండ్ కు తరలించడం జరిగింది. ఇట్టి మీడియా సమావేశంలో ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాంనరసింహ రెడ్డి ధర్మపురి ఎస్సై ఉదయ్ కుమార్, ఎస్సై2 రవికుమార్, పోలీస్ సిబ్బంది పులి రవి, రామస్వామి, రమేష్, రమేష్ నాయక్, రణధీర్, ఆరిఫ్, వెంకటయ్య మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

**జిడయ్య యాదవ్**



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పగిడి జీడయ్య యాదవ్ మరియు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు టైగర్ ఆర్ కృష్ణన్న తో జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి లకు 42 శాతం రిజర్వేషన్ల ఆర్డినెన్స్ పై సీఎంతో చర్చించారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్ మాట్లాడుతూ, బిసిల హక్కుల సాధన కోసం తీసుకోవాల్సిన తదుపరి చర్యలపై కూడా ఈ సమావేశంలో కీలకంగా మంతనాలు జరిపినట్లు తెలిపారు. అదేవిధంగా బీసీల హక్కుల రిజర్వేషన్లకు తెలంగాణ రాష్ట్రం యావత్ భారతదేశానికి ఆదర్శంగా నిలుస్తుంది అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రిజర్వేషన్ల సాధన పితామహుడు ఆర్. కృష్ణ అన్న తదుపరి తరాలకు ఆదర్శంగా చరిత్రలో నిలిచిపోతారని అన్నారు.

# నల్లబెల్లి కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ

**అధ్యక్షులుగా చిట్యాల తిరుపతి రెడ్డి**





**నేటి సాక్షి, నల్లబెల్లి ప్రతినిధి జూలై 12:** నల్లబెల్లి మండలం కాంగ్రెస్ పార్టీ నూతన కమిటి ని నియమించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి.అధ్యక్షులుగా చిట్యాల తిరుపతిరెడ్డి.వర్కింగ్ ప్రెసిడెంట్ లు వైనాల అశోక్,ఇస్తారు శేఖర్ గౌడ్, కదుర్ కటయ్య,ప్రధాన కార్యదర్శి మాలోతు మోహన్, ఉపాధ్యక్షులు ఫుల్ సింగ్,పెంతల కొమరారెడ్డి,కార్యదర్శి జిల్లా మునేందర్,జెట్టి రామ్మూర్తి,కోశాధికారి, మామిళ్ల రాజిరెడ్డి మండల కార్యవర్గాన్ని నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఇంత పెద్ద పదవి బాధ్యతలు అప్పగించిన శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి, మండల కార్యకర్తలకు అందరికీ ధన్యవాదాలు అంటూ పార్టీ కోసం కష్టపడతానంటూ తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల నాయకుల, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పార్టీ సిద్ధాంతం కోసం పనిచేస్తే అవకాశాలు వస్తాయి

**కాంగ్రెస్ పార్టీ ఆసిఫాబాద్. ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్**



**నేటి సాక్షి కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి జులై 12 :** అసిఫాబాద్ నియోజక వర్గం. కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని పని చేస్తున్నవారికి తప్పకుండ పదవులు వస్తాయని..అజ్మీరా శ్యామ్ నాయక్ అన్నారు.శనివారం అసిఫాబాద్ జిల్లా కేంద్రం లోని ప్రేమలా గార్డెన్ లో నిర్వహించిన జిల్లా కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశంలో ఎం.పీ.రాజ్యసభ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి అనిల్ కుమార్ యాదవ్ మరియూ. టి పి సి సి ప్రధానా కార్యదర్శి అచ్యుతు రమేష్ బాబు. ఎం.ఎల్.సి.దండే విట్టల్ మాజీ. ఎం ఎల్ సి పురాణం సతీష్ రాష్ట్ర చెర్మాన్ తిరపతి కలిసి శ్యామ్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్యామ్ నాయక్. మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతం కోసం పనిచేస్తే తప్పకుండ అవకాశాలు వస్తాయని భరోసా ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం కోసం పనిచేస్తోందని కష్టపడి పనిచేస్తే పదవుల్లో అందరికి అవకాశం ఉంటుందని వివరించారు.ఎవరికీ పదవులు వచ్చినా అంతా కలసి పార్టీ కోసం పని చేయాలని సూచించారు. పాత కొత్త తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా పనిచేసినప్పుడే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో పలువురు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గోరక్షే శ్రీరామరక్ష - గోఆధారిత పంచగవ్యపై శిక్షణ



- నవంబరులో మూడు రోజులు జాతీయ స్థాయి సదస్సు
- కంచి మఠం విద్యాపీఠం నిరంజన్ వర్మ గురూజీ వెల్లడి

**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** తిరుపతి, జూలై12: సమస్త మానవాళి మంచి ఆరోగ్యానికి గో ఆధారిత పంచగవ్య ఔషధాలే ప్రధానమని, ఇందుకు గోరక్షే శ్రీరామరక్ష అని కంచి మఠం విద్యాపీఠం పంచగవ్య ఆచార్యులు నిరంజన్ వర్మ గురూజీ పేర్కొన్నారు. శనివారం సాయం సంధ్య వేళ శ్రీవారి పాదాల చెంత నెలకొన్న అలిపిరి గోశాల వద్ద జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు గో పాదయాత్ర నిర్వహించిన బాలకృష్ణ గురు స్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నవంబర్ నెల 14 నుంచి 16 వరకు మూడు రోజులపాటు జాతీయస్థాయిలో సదస్సు నిర్వహించి 2000 మంది పైగా దేశం నలుమూలల నుంచి హాజరయ్యే గో బంధువులకు పంచగవ్య ఔషధాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పవిత్ర పుణ్యక్షేత్రం తిరుపతి నగరంలో నిర్వహించ తలచడం అభినందనీయమని అభయ హస్త గోవింద సేవా మండలి సభ్యులు చంద్రమౌళి, జగన్నాథం, రాష్ట్రీయ హిందూ వాహిని సంఘటన రాష్ట్ర అధికార ప్రతినిధి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండ్రాజు సుకుమార్ రాజు, ఆర్ఎస్ఎస్ పద్మనాభరెడ్డి, కనుమూరి గీతాంజలి, ఝాన్సీ లక్ష్మీబాయి, ప్రసన్న లక్ష్మి, శ్రీపతి తదితరులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి స్థానికులుగా తమ వంతు సహాయ సహకారాలు సంపూర్ణంగా అందిస్తామని వారు తెలిపారు. మానవ మనుగడకు పంచేంద్రియాలు ఎలా ఉపయోగపడతాయో గోవు నుంచి లభించే పంచగవ్యాలు మంచి ఆరోగ్యానికి ఉపయుక్తమవుతా యన్నారు. ఈ సమావేశంలో శ్రీ వినాయక సాగర్ వాకర్ అసోసియేషన్ అధ్యక్షులు సాంబశివారెడ్డి ఉపాధ్యక్షులు సుకుమార్ సహాయ కార్యదర్శి సాయి కృష్ణంరాజు, శివ ప్రసాద్ రాజు, శ్రీపతి, కనుమూరి గీతాంజలి, ప్రసన్న, లక్ష్మి, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# భారతీ సాహిత్య సమితి సేవలు అద్భుతం



- శతావధాని ఆముదాల మురళి
- 'పద్య పరిష్కృతి' పుస్తక ఆవిష్కరణ
- అలరించిన కవి సమ్మేళనం



**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** అవధాన యువ కేసరి స్వర్గీయ డాక్టర్ అందె వెంకటరాజం స్థాపించిన భారతీ సాహిత్య సమితి సేవలు అద్భుతమని శతావధాని ఆముదాల మురళి పేర్కొన్నారు. కోరుట్ల సినారే కళా భవనంలో శనివారం సాయంత్రం అభినవ పోతన వానమామలై వరదాచార్యుల స్మారక పురస్కారం, అవధాన యువకేసరి అందె వేంకటరాజం స్మారక పురస్కారం, సమితి అధ్యక్షులు కంజర్ల రామాచార్య రచించిన 'పద్య పరిష్కృతి' పుస్తకావిష్కరణ కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా ఆముదాల మురళి మాట్లాడుతూ ఎక్కడి తిరుపతి, ఎక్కడి కోరుట్ల, ఎక్కడి వరదాచార్యులు, ఎక్కడి వెంకటరాజం, ఈ సాహిత్య బంధం ఎంతో గొప్పదని పద్య రూపంలో వర్ణించారు. వరదాచార్యుల స్మారక పురస్కాన్ని శతావధాని ఆముదాల మురళి, అందె వేంకటరాజం స్మారక పురస్కారాన్ని, అష్టావధాని బండికాడ అంజయ్య గౌడ్, సమితి అధ్యక్షులు కంజర్ల రామాచార్య, ప్రధాన కార్యదర్శి బట్టు హరికృష్ణ, కోశాధికారి అందె రాజేంద్ర ప్రదానం చేశారు. అనంతరం రామాచార్య రచించిన 'పద్య పరిష్కృతి' పుస్తకంపై మరుమాముల దత్తాత్రేయశర్మ సమీక్ష చేశారు. ధర్మపురి సంస్కృత కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ కొరిడే విశ్వనాథశర్మ 'పద్య పరిష్కృతి'పై అమూల్య అభిప్రాయం వివరించారు. అనంతరం జరిగిన కవి సమ్మేళనం అలరించింది. ఈ కార్యక్రమంలో సమితి సాంస్కృతిక కార్యదర్శి రాజోజు భూమేశ్వర్, నిర్వాహకులు అందె శివప్రసాద్, నేరెళ్ల రామకృష్ణశాస్త్రి, చెన్న విశ్వనాథం, తత్వాది రాజేంద్రప్రసాద్, రుద్ర మాణిక్యం, తత్వాది మాధవి, వనపర్తి చంద్రం తదితరులు పాల్గొన్నారు.

# బీసీల మనోభావాలు దెబ్బతీసే విధంగా కాంగ్రెస్ సర్కారు



**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** రాష్ట్రంలో బీసీల మనోభావాలు దెబ్బతీసే విధంగా కాంగ్రెస్ సర్కారు వ్యవహరిస్తుంది. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడం కోసం ఆర్డినెన్సును తీసుకువస్తున్నట్టు ప్రకటించిన కాంగ్రెస్ సర్కారు వ్యవహార శైలిపై పలు అను మానాలు కలుగు తున్నాయని, ఇందులో ద్రోహంతో కూడిన కుట్ర కనిపిస్తున్నదని. వచ్చే ఎన్నికల్లో బీసీల ఓట్లు కొల్లగొ ట్టేందుకే ఈ రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చా రని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్. అన్నారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్. మాట్లాడుతూ ...స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల ఓట్లను దండుకోవడానికే కాంగ్రెస్ ప్రభుత్వం మళ్ళీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పై ఆర్డినెన్స్ నాటకం మొదలు పెట్టిందనీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కామారెడ్డి సభలో బీసీ డిక్లరేషన్ అమలు చేస్తామని వెల్లడించి, 20 నెలలు కాలయాపన చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రప్రభుత్వానికి , రాష్ట్రపతి ఆమోదానికి పంపడం జరిగిందని, ఇప్పుడు కొత్తగా ఆర్డినెన్స్ పేరుతో మరో మోసానికి తెరలేపిందని ఆరోపించారు. గతంలో మహారాష్ట్ర,బీహార్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో ఆర్డినెన్స్ ద్వారా రిజర్వేషన్ పెంచాలని చూస్తే కోర్టులు కొట్టివేసిన విషయం ప్రభుత్వానికి తెలియదా అని ప్రశ్నించారు. తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్, జాతీయస్థాయిలో ప్రతిపక్ష ఉన్న అయినప్పటికీ బీసీ బిల్లు విషయంలో కేంద్రంపై ఒత్తిడి తీసుకు రాలేదని విమర్శించారు. అన్నీ తెలిసి కూడా బీసీలకు ద్రోహంచేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను ఖండిస్తున్నామన్నారు. 42శాతం రిజర్వేషన్లు ఇవ్వకపోతే కాంగ్రెస్ సర్కారు ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. బీసీ రిజర్వేషన్ల విష యంలో ఈ సర్కార్ ఘరానా మోసానికి పాల్పడుతుంది. అసెంబ్లీలో పెట్టిన బీసీ బిల్లులను గవర్నర్ ద్వారా ఢిల్లీకి పంపారని, ప్రస్తుతం అది కేంద్రం వద్ద ఉన్నదని, గతంలో మహారాష్ట్ర, తమిళనాడు, బీహార్ రాష్ట్రాల్లో కూడా ఇలాగే జీవో జారీ చేస్తే అవి కోర్టుల్లో నిలబడలేదని గుర్తు చేశారు. చట్టబద్ధత లేని కులగణన జరిపిన కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన చెల్లదని కేంద్రప్రభుత్వం కూడా తెలుపడం జరిగిందని అయినా ఇంకా బీసీ లను మోసం చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తున్న కాంగ్రెస్ పార్టీకి బీసీ లు స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ విలేఖరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నడిపెల్లి మురళీధర్ రావు,బొడ్డు రవీందర్,నారాయణదాసు మారుతి, కల్వచర్ల కృష్ణవేణి, బాదే అంజలి, గాద%శీ% విజయ, పిల్లి రమేష్ జిట్టవేన ప్రశాంత్, గుంపుల లక్ష్మీ,నూతి తిరుపతి, బుర్ర వెంకటేష్ కొడి రామకృష్ణ సత్యప్రసాద్, నీరటి శ్రీనివాస్,తోకల రమేష్,సట్టు శ్రీనివాస్ కుమార్ నాయక్, ముక్కెర మొగిలిగుర్రం పద్మ గౌడ్, సారయ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ మీటర్ల విద్యుత్ భారాలు వ్యతిరేకించండి

**సిపిఎం జిల్లా విస్తృత సమావేశం లో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి. వెంకటేశ్వర్లు ప్రజనీకానికి పిలుపు**



**నేటి సాక్షి అన్నమయ్య జిల్లా ప్రతినిధి :** ప్రజల పై విద్యుత్ చార్జీల భారాన్ని తగ్గించాలని, స్మార్ట్ మీటర్ల, ట్రూ ఆఫ్ చార్జీల పేరు తో ప్రజల నడ్డి విరుస్తున్న కూటమి ప్రభుత్వ విధానాన్నిప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి. వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయం లో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సీ. రవికుమార్ అధ్యక్షతన జరిగిన జిల్లా విస్తృత సమావేశం లో ఆయన మాట్లాడుతూప్రజల మీద ప్రభుత్వం 24-25 సంవత్సరం నకు మోపుతున్న విద్యుత్ సర్దుబాటు చార్జీల భారం 842 కోట్ల రూపాయలను ఉపసంహరించు కోవాలని, వచ్చిన సంవత్సరం లోపల 15485 కోట్ల అదనపు భారం మోపిందని వసూలు చేసిన 2873 కోట్ల రూపాయల్ని ప్రజలకి ఇవ్వాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తున్నదని తెలిపారు. యూనిట్ కి నలభై పైసలు వసూలు చేస్తున్న విధానాన్ని ఆగస్టు నుండి నిలిపి వేయాలని, విద్యుత్ చార్జీలు పెంచభోమని తగ్గిస్తామన్న హామీని నిలబెట్టుకోవాలని తెలిపారు. విద్యుత్ 2022 సవరణ చట్టం లో భాగంగానే విద్యుత్ రంగం ప్రైవేటీకరించి ,కార్పొరేట్ల జేబుల నిపండానికి కృషి చేస్తున్నదని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నపుడు స్మార్ట్ మీటర్ల పగల్గొట్టండి అని పిలుపునిచ్చిన లోకేష్ వేగంగా స్మార్ట్ మీటర్ల అమలు చేయడం ప్రజానీనికి చేస్తున్న అతి పెద్ద ద్రోహం గా పరిగనించాలని రాబోయే కాలంలో స్మార్ట్ మీటర్ల బిగింపునకు వ్యతిరేకంగా ప్రజలకు మద్దతుగా అన్ని ప్రజాసంఘాలు, పార్టీ లు పోరాటాలు చేయాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి పి. శ్రీనివాసులు మాట్లాడుతూ వచ్చే రెండు వారాల్లో జిల్లా లో 15 మండలాలు 22 వార్డులు, 8 గ్రామాల్లో విద్యుత్ చార్జీలు పెంపు వ్యతిరేక కార్యక్రమాలను సచివాలయాల నుండి కలెక్టరేట్ వరకు ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ప్రచార, ఆందోళన కార్యక్రమాలు చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఏ. రామాంజులు డి. వెంకట్రామయ్య శాఖా కార్యదర్శులు మాధవయ్య వెంకటాచలపతి, భాగ్యలక్ష్మి, లక్ష్మిదేవి భాగ్యమ్మ సభ్యులు ఈశ్వరయ్య శివరాం ప్రసాద్, శ్రీరాములు, గౌరి , తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42% రిజర్వేషన్లపై కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



**నేటి సాక్షి, బెజ్జంకి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించనున్నట్టు మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ, సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బానసంచాలు కాల్చి, స్వీట్లు పంచుతూ సంబరాలు జరిపారు. బీసీలకు రిజర్వేషన్ అమలుపై ముందడుగు వేసినందుకు సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణలకు కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ పులి కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ ప్రకటించిన మాటను నెరవేర్చేందుకు ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ పులి కృష్ణ, వైస్ చైర్మన్ చిలివేరు శ్రీనివాస్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు గూడెల్లి శ్రీకాంత్ ముదిరాజ్, మండల యువజన అధ్యక్షుడు కర్రవుల సందీప్, ఎస్సీ సెల్ కొంకటి రాములు, మైనారిటీ సెల్ ముహమ్మద్ జహంగీర్, ఆలయ చైర్మన్ జెల్ల ప్రభాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కరవేణి పోచయ్య, మరియు కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీడీపీ పార్టీ బలోపేతానికి చిత్తశుద్ధితో కృషి చేయాలి

**చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే మురళీమోహన్, టిడిపి మండలాధ్యక్షులు**



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావును, శనివారం చిత్తూరు ఎంపీ కార్యాలయంలో పూతలపట్టు శాసనసభ్యులు కలికిరి మురళీమోహన్.., కొత్తగా ఎన్నికైన మండలాధ్యక్షులు, టీడీపీ నేతలతో కలిసి మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన సారథులను చిత్తూరు ఎంపీకి పరిచయం చేశారు. చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ.., బంగారు పాళెం మండలాధ్యక్షుడు ధరణి, తవణంపల్లి మండలాధ్యక్షులు వెంకటేష్ చౌదరి, ఐరాల మండలాధ్యక్షులు హరి బాబు నాయుడులకు శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగు దేశం పార్టీ బలోపేతానికి చిత్తశుద్ధితో కృషి చేయాలని ఆయన సూచించారు. సమన్వయం తో పనిచేసి, పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని కోరారు. అనంతరం కొత్త మండలాధ్యక్షులు ఎంపీ, ఎమ్మెల్యేలను దుశ్శాలువా, గజమాలతో సత్కరించారు. అనంతరం పూతలపట్టు నియోజకవర్గ అభివృద్ధికి ఎంపీ నిధులను మంజూరు చేయాలని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావుకు విజ్ఞప్తి చేశారు పూతలపట్టు శాసనసభ్యులు కలికిరి మురళీమోహన్. కొత్తగా ఎన్నికైన మండలాధ్యక్షులు, టీడీపీ నేతలతో కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఇందుకు చిత్తూరు పార్లమెంటు సభ్యులు సానుకూలంగా స్పందించారు. పూతలపట్టు అభ్యున్నతికి తన సహాయ సహకారాలు అందించేందుకు వెనకాడబోనని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు వారికి భరోసానిచ్చారు. చిత్తూరు ఎంపీని కలిసిన వారిలో పోల్ మేనేజ్మెంట్ కో-ఆర్డినేటర్ గిరిధర్ బాబు, టిడిపి సీనియర్ నాయకులు ఉప్పలపాటి బాబు రావు, సురేంద్ర నాయుడు, దేవాజీ, దాము, అర్జున,జ్ఞాను చౌదరి, ధరణి, మాధవరావు, కృష్ణమూర్తి తదితరులు ఉన్నారు.

# దొడ్డా నారాయణరావుకు నివాళు లర్పించిన మాజీమంత్రి



**నేటి సాక్షి చిలుకూరు :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గ పరిధిలోని చిలుకూరు మండల కేంద్రంలో అనారోగ్యంతో మృతి చెందిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, సీనియర్ కమ్యూనిస్టు నాయకుడు, ఉమ్మడి నల్లగొండ జిల్లా సీపీఐ మాజీ కార్యదర్శి, చిలుకూరు మాజీ ఎంపీపీ దొడ్డా నారాయణరావు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జగదీష్ రెడ్డి మాట్లాడుతూ... ప్రస్తుత రాజకీయాల్లో అత్యంత విలువలు కలిగిన వ్యక్తి. నమ్మిన సిద్ధాంతం కోసం నిలబడ్డ మనిషి. 1940 వ దశకంలో నిజాం నవాబుకు వ్యతిరేకంగా పోరాడిన తెలంగాణ రైతన్న సాయిధ పోరాటయోధుడు. సీనియర్ కమ్యూనిస్టు నాయకుడు. అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెన్నపల్లి చందర్రావు. కమ్యూనిస్టు నాయకులు. కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామదేవతలకు చీరలు,పూజా సామాగ్రి అందజేత

**గిరి ప్రదక్షిణ వ్యవస్థాపకులు సురేష్ ఆత్మారాం**



**నేటి సాక్షి,కొడిమ్యాల జులై 12 :** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోనీ వూల్లే పోచమ్మ, హిందూర్ పోచమ్మ మరియు ఎల్లమ్మ దేవాలయాలకు ఆషాడ మాసం సందర్భంగా చిలుకూరి బాలాజీ దేవాలయం శివాలయం ప్రధాన అర్చకులు మరియు కొండగట్టు గిరి ప్రదక్షణ వ్యవస్థాపకులు సురేష్ ఆత్మారామ్ మహారాజ్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం దాతల సహకారంతో ఆలయాలకు చీరలు, ఒడిబియ్యం, పూజా సామాగ్రి తదితర సామగ్రి శనివారం రోజున గిరి ప్రదర్శన సభ్యులు ఆధ్వర్యంలో అంద జేయబడింది. కొండగట్టు గిరి ప్రదక్షిణ సభ్యులు, ఆలయ సభ్యులు, పూజారులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా,కొండగట్టు గిరిప్రదక్షిణ సభ్యులు చెన్న దేవేందర్,మంచాల శ్రీనివాస్, కంచర్ల రామస్వామి, భోగ రాకేష్, ఏనుగు ఆదిరెడ్డి, బాలే గణేష్,అర్చకులు దెందుకూరి భాస్కర్,ఇందూర్ పోచమ్మ, వూల్లె పోచమ్మ, ఎల్లమ్మ. దేవాలయాల అధ్యక్షులు రాచకొండ చంద్ర మోహన్, గడ్డమీది గంగయ్య, నేరెళ్ళ లక్ష్మణ్, ఆలయ నిర్వాహకులు మరియు ప్రజలు ఈ కార్యక్రమం లో పాల్గొనడంతో కార్యక్రమం మరింత విజయవంతంగా జరిగింది.

# గుడుంబా పట్టివేత



**నేటి సాక్షి,వేమనపల్లి :** గుడుంబా తరలిస్తున్న వ్యక్తిని శనివారం నీల్వాయి ఎస్సై శ్యామ్ పటేల్ పట్టుకొని కేసు నమోదు చేశారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం నెన్నెల మండలంలో ని లంబాడితండాకు చెందిన ధరావత్ రవి ద్విచక్ర వాహనాంపై 100 లీటర్ల గుడుంబాతో వేమనపల్లి వస్తున్నాడు. నాగారం అటవీ ప్రాంతంలో తనిఖీ చేయగా బైక్ విడిచి పారిపోయే ప్రయత్నం చేయగా పోలీసులు వెంబడించి పట్టుకొవడం జరిగిందని, ద్విచక్ర వాహననం స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. గుడుంబా, అక్రమ మద్యం షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.